క్లుప్తంగా

గోశాల ప్రారంభం



గోవును పూజిస్తున్న భక్తులు

సరుబుజ్జిలి: గోమాతను ప్రతిఒక్కరూ పూజించాలని పెద్దపాలెం సర్పంచ్ సర్ధరి గురువులు నాయుడు అన్నారు. మండలంలోని చినపాలెం గ్రామానికి సమీపంలో గల సోమాలమ్మ ప్రసన్న ఆభయాంజనేయ గోశాలను ఆదివారం ప్రారంభించారు. ఆలయ కమిటీ చైర్మన్ మెండ సూర్యారావు, ఆలయ అర్చకుడు మావుడూరి కృష్ణారావు శర్మ, భక్తులు పాల్గొన్నారు.

శ్రేయమిశ్రాకు అభినందనలు



జ్ఞాపకను అందుకున్న శ్రేయమిశ్రా

పాతపట్నం: విశాఖ పట్టణంలోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో శనివారం ప్రపంచ పాటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా విశాఖ జిల్లా ఫొటో, విడియోగ్రఫీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నృత్య ప్రదర్శలు నిర్వహించారు. ఇందులో పాతపట్నం జర్నలిస్ట్ కాలనీకి చెందిన శ్రేయమిశ్రా నృత్య ప్రదర్శనలో పాల్గొని ప్రతిభ చాటారు. అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు మోహన్, మధు, నాటాచార్యులు అర్చన, ఉషశ్రీ జ్ఞాపికను అందజేశారు. శేయమిశ్రాకు పాతపట్నం మండలానికి చెందిన అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

22న కంటి వైద్య శిబిరం

సారవకోట: మండలంలోని అలుదు గ్రామంలో ఈ నెల 22న పరిమళ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నారు. ఈ మేరకు వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తన తల్లి జ్ఞాపకార్థం కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. శంకర్ ఫౌండేషన్ నుంచి వైద్యులు వచ్చి కంటి పరీక్షలు నిర్వహిస్తారన్నారు. చుట్టు పక్కల గ్రామాల ప్రజలు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఆమదాలవలస రూరల్: మండలంలో కొత్త రోడ్డు వద్ద ఆమదాలవలస నుంచి శ్రీకాకుళం వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా విద్యుత్ స్తంభాలను సోమవారం మార్పిడి చేయనున్నారు. ఈ మేరకు ఎలక్ట్రికల్ రూరల్ ఏఈ బి.రవికుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు రాగోలు సబ్‌స్టేషన్ పరిధిలో గల కొత్తరోడ్డు, గోపీనగర్, తోటాడ, అక్కివరం, మహసాహెబ్‌పేట గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు.

నేడు లచ్చుమన్నపేటలో గడపగడపకు మన ప్రభుత్వం

నరసన్నపేట: మేజరు పంచాయతీ నరసన్నపేటలోని లచ్చుమన్నపేట పరిసర వీధుల్లో సోమవారం ఉదయం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ నిర్వహించనున్నారు. ఈ మేరకు ఎంపీపీ ఆరంగి మురళి, సర్పంచ్ బూరల్లి శంకర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

నేడు మండల సమావేశం

హిరమండలం: స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ తూలుగు మేనక అధ్యక్షతన సోమవారం ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నారు. ఈ మేరకు ఎంపీడీఓ బొడ్డేపల్లి శైలజ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల స్థాయి అధికారులు శాఖల వారీగా నివేదికలతో విధిగా హాజరుకావాలన్నారు. జెడ్పీటీసీ, కో ఆప్షన్ సభ్యులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొనాలని కోరారు.

గద్దర్ పాట చిరస్మరణీయం



మాట్లాడుతున్న నరసింహులు

ఆమదాలవలస: ప్రజాయుద్ధ నౌక గద్దర్ పాట చిరస్మరణీయమని, సాహిత్యం ఉన్నంత కాలం ఆయన పాట ఉంటుందని ఆమదాలవలస విశ్వసాహితి అధ్యక్షుడు పి.పి.నరసింహులు మాస్టారు అన్నారు. బీఆర్ నగర్‌లో గల విశ్వసాహితి కార్యాలయంలో ఆదివారం గద్దర్ సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహులు మాట్లాడుతూ విప్లవ ఉద్యమంలో గద్దరు లేనిలోటు పూడ్చలేనిదన్నారు. పట్టణానికి చెందిన పలువురు కవులు గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కవి బగాది వెంకటరావు, తమ్మినేని సీతారామాచార్యులు, పి.సూర్యనారాయణ, కె.చంద్రమౌళి, జి.కృష్ణారావు, ఎన్.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వార్డు స్థానాల్లో వైఎస్సార్‌సీపీ మద్దతుదారుల..

విజయ దుందుభి

నరసన్నపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో శనివారం వార్డు స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో 12 మంది, ఆమదాలవలస నియోజకవర్గంలో నలుగురు, పాతపట్నంలో 12 వార్డు సభ్యులకు 8 మంది వార్డు సభ్యులు వైఎస్సార్‌సీపీ మద్దతుదారులు విజయం సాధించారు. వీరికి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలియజేశారు.

నరసన్నపేట/ఆమదాలవలస/ఎల్.ఎన్.పేట



చింతాడ సునీత, కలివరం, 2వ వార్డు, ఆమదాలవలస (ఏకగ్రీవం)

మజ్జి లక్ష్మి, కొరపాం, 4వ వార్డు, ఆమదాలవలస

వందాన అప్పలనర్సమ్మ, తెలిగిపెంట, 10వ వార్డు, సరుబుజ్జిలి

కాగితాపల్లి శివ, పొందూరు, 14వ వార్డు, పొందూరు (ఏకగ్రీవం)



కర్ణం రమణమ్మ, లక్ష్మీనర్సుపేట, 3వ వార్డు, ఎల్.ఎన్.పేట

బి.కరుణ, చాకిపల్లి, 3వ వార్డు, పాతపట్నం

యజ్జల హేమలత, సరాలి, 2వ వార్డు, పాతపట్నం

కుంచి నీలమ్మ, గురండి, 8వ వార్డు, పాతపట్నం

సిరిపురం భాస్కరావు, సరాలి- 4వ వార్డు, పాతపట్నం

సవర జగ్గారావు, దారిపేట-8వ వార్డు, మెళియాపుట్టి

గేదెల రవి, చాపర-9వ వార్డు, మెళియాపుట్టి

వాడాడ కుమారి, బొత్తాడసింగి- 4వ వార్డు, ఎల్.ఎన్.పేట



చిట్టి సుధారాణి, దూకులపాడు, 8వ వార్డు నరసన్నపేట (ఏకగ్రీవం)

గేదెల లక్ష్మి, గోవర్ధనపురం, 1వ వార్డు, సారవకోట, (ఏకగ్రీవం)

బి.మాధురి, చిన్నకిట్టాలపాడు, 3వ వార్డు, సారవకోట (ఏకగ్రీవం)

చిప్పాడ రాము, తెలగవలస, 1వ వార్డు, నరసన్నపేట (ఏకగ్రీవం)

మెంతి శివాణి, మడపాం, 8వ వార్డు, నరసన్నపేట (ఏకగ్రీవం)

వారణాశి శివశంకర్, 7వ వార్డు నరసన్నపేట (ఏకగ్రీవం)

కింతలి విశ్వనాథం, తెలగవలస, 8వ వార్డు నరసన్నపేట (ఏకగ్రీవం)

కుర్మాన సింహాచలం, కత్తిరివానిపేట, 9వ వార్డు జలుమూరు (ఏకగ్రీవం)

కోమల మహేష్, చిన్నకిట్టాలపాడు, 10వ వార్డు సారవకోట (ఏకగ్రీవం)

పొన్నాన సూర్యానారాయణ, లక్ష్మీపురం, 3వ వార్డు సారవకోట (ఏకగ్రీవం)

ఉర్జాల ఉమ, కొత్తరేవు, 1వ వార్డు, పొలాకి (మెజార్టీ 20 ఓట్లు)

లబ్బ రాజారావు, కోమర్తి, 3వ వార్డు, నరసన్నపేట (మెజార్టీ 24 ఓట్లు)

తాగునీటికి అధిక ప్రాధాన్యం



కుళాయి శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

నరసన్నపేట: తాగునీరు అందించేందుకు అన్ని విధాలా చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. మేజరు పంచాయతీ వీరన్నాయుడు కాలనీలో తాగునీటి కుళాయి పనులను ఆదివారం ప్రారంభించారు. సీఎండీఎఫ్ నిధులు రూ.8 లక్షలతో వీరన్నాయుడు, కలాసీ కాలనీలో గల ప్రధాన వీధుల్లో 50 పబ్లిక్ కుళాయిలను వేయనున్నారు. దీంట్లో మొదటి కుళాయిని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో నీటి ఎద్దిడి ఉన్న వీధులను గుర్తించామన్నారు. ప్రాధాన్యతా క్రమంలో నీటి సదుపాయం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పోలాకి జెడ్పీటీసీ ధర్మాన కృష్ణచైతన్య, ఎంపీపీ ఆరంగి మురళి, జెడ్పీటీసీ చింతు అన్నపూర్ణ, ఎంపీటీసీ బోయిన త్రివేణి బాలకృష్ణ, వార్డు సభ్యురాలు మాధవీ సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ మద్దతుదారులదే హవా

- ఉప ఎన్నికల్లో విజయం సాధించిన అభ్యర్థులను సత్కరించిన తమ్మినేని చిరంజీవినాగ్



ఉప ఎన్నికల్లో గెలిచిన సర్పంచ్, వార్డు మెంబర్‌లను సత్కరిస్తున్న చిరంజీవినాగ్

ఆమదాలవలస: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ 175కు 175 సీట్లు విజయానికి సూచికే ప్రస్తుతం వచ్చిన పంచాయతీ సర్పంచ్, వార్డు మెంబర్‌ల ఉప ఎన్నికల ఫలితాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ అన్నారు. ఈ ఎన్నికల్లో విజయం సాధించిన వారికి స్పీకర్ క్యాంపు కార్యాలయంలో ఆదివారం సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా చిరంజీవినాగ్ మాట్లాడుతూ ఆమదాలవలస నియోజకవర్గంలో ఆమదాలవలస మండలం అక్కివరం గ్రామ పంచాయతీలో జరిగిన ఉప ఎన్నికలో సర్పంచ్‌గా వైఎస్సార్‌సీపీ మద్దతుదారు గురుగుబిల్లి జయ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారన్నారు. బూర్జ మండలం పెదలంకం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ మద్దతుదారు కాగితాపల్లి గోవిందరావు 80 ఓట్లు మెజారిటీతో సర్పంచ్‌గా విజయకేతనం ఎగురవేశారన్నారు. ఆమదాలవలస మండలం కలివరం గ్రామంలో వార్డ్ మెంబర్‌గా చింతాడ సునీత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలిపారు. కొరపాం గ్రామంలో వార్డు మెంబర్‌గా మజ్జి లక్ష్మి గెలిపొందారన్నారు. సరుబుజ్జిలి మండలం తెలుగిపెంట గ్రామంలో వార్డు మెంబర్‌గా వైఎస్సార్‌సీపీ మద్దతుదారు వందాన అప్పల నరసమ్మ విజయం సాధించారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఆమదాలవలస నియోజవర్గంలో టీడీపీకి నామరూపాలు లేకుండా ప్రజలు తీర్పు ఇస్తారన్నారు. సీఎం జగన్‌మోహన్ రెడ్డి అందిస్తున్న పథకాలు ప్రజలు గుండెల్లో ఉన్నాయన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బెవర మల్లేశ్వరరావు, జి.నీలారావు, చేపాన కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు బాలరామాయణం పోటీలు



విజేతలతో నిర్వాహకులు

శ్రీకాకుళం కల్చరల్: పాతశ్రీకాకుళంలోని చిల్డ్రన్స్ లాఫింగ్ క్లబ్ ఆధ్వర్యంలో చిన్నారులకు బాలరామాయణంపై ఆదివారం పోటీలు జరిగాయి. పిల్లలు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు. సుధాన్వ సాయి, బి.పరిమళ సమృద్ధి మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. వీరికి నిర్వాహకులు బహుమతులను అందజేశారు.

కార్యక్రమంలో క్లబ్ నిర్వాహకులు ఎల్.నందికేశ్వరరావు, నిక్కు హరిసత్యన్నారాయణ, ప్రసాద్, ఎల్.దీప్తి పాల్గొన్నారు.

స్నేహితులకు అండగా..



ఆటోను ప్రారంభిస్తున్న పూర్వ విద్యార్థులు

సంతబొమ్మాళి: బోరుభద్ర హైస్కూల్‌లో చదువుకున్న 2000-01 పదో తరగతి పూర్వ విద్యార్థులు స్నేహితులకు ఆర్థికసాయం చేసి అండగా నిలిచారు. బోరుభద్ర పాల పోలమతల్లి అవరణలో పూర్వ విద్యార్థి బరిటి మల్లేశ్వరరావుకు రూ. 40 వేలు విలువ కలిగిన ఆటోను, మరో స్నేహితుడు కుమ్మరి పోలారావు ఇటీవల చనిపోవడంతో అతని కుటుంబానికి రూ. 10 వేలు ఆర్థిక సాయాన్ని ఆదివారం అందజేశారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి



డీఎం ప్రసాద్‌ను కలిసిన 108 ఉద్యోగ సంఘం నేతలు

జలుమూరు: తమ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని 108 అంబులెన్స్ ఉద్యోగుల సంఘం వైఎస్సార్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు సూర్యనారాయణ కోరారు. ఈ మేరకు నూతనంగా బాధ్యతలు చేపట్టిన డీఎం బొమ్మాళి ప్రసాద్‌ను ఆదివారం జిల్లా కార్యాలయంలో కలిసి సమస్యలు విన్నవించారు. డీఎంను కలిసిన వారిలో గోవిందరావు, రాజశేఖర్, రామకృష్ణ, డిల్లేశ్వరరావు, తారక రామచంద్రరావు, రాము తదితరులు ఉన్నారు.

సామాజిక తనిఖీ ప్రక్రియ ప్రారంభం



రికార్డులు సేకరిస్తున్న డీఆర్పీ యజ్జల శ్రీను

మెళియాపుట్టి: మండల వ్యాప్తంగా 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ, ఐటీడీఏ, పీఆర్ తదితర శాఖలకు సంబంధించిన పనులను క్షేత్రస్థాయిలో తనిఖీ చేయనున్నారు. ఈ నేపథ్యంలో తనిఖీ బృందం మండల కేంద్రంలోని ఉపాధి కార్యాలయానికి ఆదివారం వచ్చారు. రికార్డులను సంబంధిత శాఖ వారి వద్ద సేకరించడం ప్రారంభించారు. సోమవారం సమన్వయ సమావేశం నిర్వహించనున్నట్లు ఎస్ఆర్పీ కె.వి.రమణ, ఏపీఓ రవి, ఈసీ ఆదినారాయణ తెలిపారు. డీఆర్పీలు ఆనంద్, యజ్జల శ్రీను, ప్రసాద్, రవణబాబు, సత్యనారాయణ తదితరులున్నారు.

విశిష్టమైనది కనకధారా స్తోత్రం



శర్మను సన్మానిస్తున్న మందిరం సభ్యులు

శ్రీకాకుళం కల్చరల్: ఎంతో విశిష్టమైనది కనకధారా స్తోత్రమని ప్రముఖ అవధాని రంప సాయికుమార్ శర్మ అన్నారు. స్థానిక ఉపనిషత్ మందిరంలో కనకధారా స్తోత్రంపై ఆదివారం ఉపన్యాసం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రచించిన ఈ స్తోత్రం ప్రతి ఒక్కరూ చదివితే సిరిసంపదలు లభిస్తాయన్నారు. ముందుగా వి.సాయికుమార్ శర్మను మందిరం సభ్యులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మందిరం ఉపాధ్యక్షులు పతంజలి శాస్త్రి నరసింహమూర్తి, బాబూరావు, కోమల్‌రావు పాల్గొన్నారు.

విశ్వకర్మ ఆలయ నిర్మాణానికి రూ.2 లక్షల విరాళం



చెక్కును అందజేస్తున్న భాస్కర్‌రావు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని మండలవీధికి చెందిన రాయల భాస్కరరావు తన భార్య సావిత్రమ్మ జ్ఞాపకార్థం హైదరాబాద్‌లోని విశ్వకర్మ ఆలయ నిర్మాణం కోసం రూ.2 లక్షల విరాళాన్ని ఆదివారం అందించారు. హైదరాబాద్ బొరబండ ప్రాంతంలోని మల్లన్న గుడి ఏరియా వద్ద నిర్మాణం అవుతున్న ఆలయానికి గాయత్రీ విశ్వకర్మ భగవాన్ ఆలయ కమిటీ సభ్యులు పోరపాక పెద్ద మల్లేశ్వరరావు ఆచారికి శ్రీకాకుళంలోని భాస్కరరావు ఇంటివద్ద సంబంధిత చెక్కును అందచేశారు. ఈ సందర్భంగా మల్లేశ్వరరావు మాట్లాడుతూ సుమారు రు.2 కోట్ల వ్యయంతో ఆలయ నిర్మాణం చేపట్టామని, ఎవరైనా దాతలు ముందుకు వచ్చి ఆర్థికంగా చేయుతనివ్వాలని కోరారు. కార్యక్రమంలో వావిలపల్లి సూర్యనారాయణ, రాబల్లి రామలింగం ఆచారి పాల్గొన్నారు.

న్యాయవాదులపై దాడులను అరికట్టేందుకు చర్యలు



మాట్లాడుతున్న బొడ్డేపల్లి మోహన్‌రావు

ఆమదాలవలస: న్యాయవాదులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు చర్యలు చేపట్టినట్లు, దీన్ని ఆలిండియా లాయర్స్ యూనియన్ (ఐలు) 12వ రాష్ట్ర మహాసభ తీర్మానించిందని ఐలు రాష్ట్ర కమిటీ సభ్యుడు బొడ్డేపల్లి మోహన్‌రావు అన్నారు. స్థానిక సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో ఆదివారం న్యాయవాదులతో సమావేశమై ఈ విషయాన్ని వెల్లడించారు. న్యాయవాదులపై దాడులు నివారించాలని రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరారు. సుప్రీంకోర్టు, హైకోర్టులలో న్యాయమూర్తుల నియామకంలో సామాజిక న్యాయం పాటించాలన్నారు. దక్షిణాదిలో సుప్రీం కోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని తీర్మానించారు. కోర్టులలో మహిళా న్యాయవాదులు, కక్షిదారులకు కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. న్యాయవాదుల సంక్షేమ నిధిని ప్రభుత్వం విడుదల చేయాలని జూనియర్ లాయర్లకు స్టైఫండ్ క్రమం తప్పకుండా అందజేయాలని కోరారు. బార్ అసోసియేషన్ అధ్యక్షురాలు కణితి విజయలక్ష్మిభాయ్, సీనియర్ న్యాయవాదులు హనుమంతు ప్రసాదరావు, బి.సీతారాం, గురుగుబెల్లి ప్రభాకరరావు, రాజేశ్వరరావు, తమ్మినేని అన్నంనాయుడు, కె.త్రినాథరావు, సీపాన గోవిందరావు, బొనిగి రమణ, అల్లాడ విజయ్ కుమార్, ప్రసాదరావు, హనుమంతు అచ్చెన్నాయుడు, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సస్యరక్షణతో మేలైన దిగుబడి



రైతులకు అవగాహన కల్పిస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బంది

కొత్తూరు: సస్యరక్షణతో మేలైన పంట దిగుబడి సాధించవచ్చునని ప్రకృత్యి వసాయ కార్యకర్త జగన్ అన్నారు. మండలంలోని ప్రకృతి వ్యవసాయ విభాగం వారి ఆధ్వర్యంలో బమ్మిడి, కలిగాం గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు ఆదివారం అవగాహన కల్పించారు. వరి పంటలో ఎక్కువగా ఆశించే కాండం తొలుచు పురుగు నివారణకు రసాయనిక పురుగు మందులకు బదులుగా తక్కువ ఖర్చుతో లింగాకర్షణ బుట్టలు, పసుపు రంగు అట్టలతో చీడపీడలను నివారించవచ్చునని రైతులకు వివరించారు. ఈ గ్రామాల్లో 11 మంది రైతులతో 10.50 ఎకరాల్లో లింగాకర్షణ బుట్టలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామంలో ఉన్న ఎన్‌పీఎం షాపుల్లో అందుబాటులో ఉంటాయని తెలిపారు. వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆలయ సింహద్వారం నిర్మాణం



శంకుస్థాపన కోసం పూజలు చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

ఆమదాలవలస: ఆమదాలవలస పట్టణ గ్రామ దేవత పాలపోలమ్మ అమ్మవారి ఆలయానికి వెళ్లే సింహద్వారం నిర్మాణానికి ఆదివారం ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శంకుస్థాపన చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు కూన బాలకృష్ణ దంపతులతో వేదపండితులు ప్రసాద్ శర్మ, రాజేష్‌శర్మలు ప్రత్యేక పూజలు చేయించారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ సింహద్వారం నిర్మాణానికి సి.ఎం.ఆర్ నుంచి రూ.15 లక్షల నుంచి రూ.20లక్షల వరకు విరాళం అందజేస్తున్నట్లు వారు ప్రకటించారని తెలిపారు. అలాగే అమ్మవారికి బంగారు కిరీటం చేయించేందుకు స్పీకర్ సతీమణి తమ్మినేని వాణీ సీతారాం రూ.లక్ష విరాళంగా అందజేశారన్నారు. ఆలయ ప్రాంగణలో గణపతి, సుబ్రహ్మణ్యేశ్వరస్వామి విగ్రహాలు ఏర్పాటుకు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ రూ.2 లక్షలు విరాళంగా అందించారని తెలిపారు.

క్యాన్సర్ బాధితురాలికి ఆర్థికసాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

కవిటి: లండారపుట్టుగ పంచాయతీ కొత్తపుట్టుగ గ్రామానికి చెందిన నర్తు జయమ్మ కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుంది. ప్రస్తుతం శ్రీకాకుళం జెమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. ఈ విషయాన్ని తెలుసుకున్న అబ్దుల్ కలాం ఫౌండేషన్ సంస్థ ఉదారంగా స్పందించింది. బాధితురాలి ఇంటికి ఆదివారం వెళ్లి తమ సంస్థ తరపున వైద్యఖర్చుల కోసం పది వేల రూపాయలను అందించి మానవత్వాన్ని చాటుకన్నారు. ఆపదలో ఉన్న తమ కుటుంబం చూపిన అభిమానానికి బాధితురాలి భర్త గున్నయ్య కృతజ్ఞతలు తెలిలియజేశారు. కార్యక్రమంలో బల్ల కాంతారావు మాస్టారు పాల్గొన్నారు.